మాధవవర్మ సూర్యపీఠంలో కృష్ణాలంక సమీపంలో కూర్చున్నాడు. ఇప్పుడాయనను ఎవరూ గుర్తుపట్టలేరు. చివరకు తన పట్టమహిషి చంద్రావతికూడా. తలపాగా, పొడవైన లుంగీ, కృత్రిమమైన గడ్డమూ. చూడడాని కెవరో లంకలో పనిచేసే వ్యక్తి అని అనుకునే ఆస్కారాలున్నాయి.

వాతావరణం బాగా చల్లబడింది. కృష్ణా తరంగాలమీదనుండివచ్చిన పవనుడు మంట గాడ్పులను శాంతింప చేస్తున్నాడు. చల్లగాలికి అక్కడక్కడ విజయవాటిక జనం చేరారు. కొందరు కనకదుర్గ మహిమను గూర్చిన కథలు చెప్పుకుంటున్నారు. మరికొందరు యువరాజా కొత్తగా కొన్న పారసీకపు గుర్రాల సౌందర్యాన్ని ప్రశంసిస్తున్నారు. మరోకచోట మహారాజుకూ సోమరాజవంశస్థుడైన చంద్రగుప్తునికీ జరిగిన యుద్ధంలో మహారాజు ఎలా వ్యూహాలన్ని జయించాడో ఒకడు ప్రత్యక్ష కథనం చేస్తున్నాడు. ఒకరిద్దరు ప్రజలు ఆవేటి పంటలనుగూర్చి, రాజుగారు చేస్తున్న యాగాలనుగూర్చి, అందులో వారిచ్చే భూరిదానాలగూర్చి కబుర్లు చెప్పుకుంటున్నారు.

మాధవుడు అలలు ప్రవహిస్తున్న కృష్ణమ్మను చూస్తూ విక్షిప్తంగా కూర్చున్నాడు. తన జీవనవాహిని ఉన్నదానది. తానొక ప్రవంతి, తన పత్ని భూమి. నదిలో పడిన బంతులవల్లే తన విష్ణుకుండిన రాజ్య ప్రతాపాలు. తన కుమారుడు ... తన కుమారుని దేనితో పోల్చాలి? ఉపమానంకోసం ఆలోచిస్తున్నాడు. చంద్రోదయమైంది. నదీ గమనంలో కొంత మార్పు గోచరించింది. కళంకితుడైన చంద్రుని చూస్తున్నాడు మాధవుడు.

ఇంతలో కేకలు వేసుకుంటూ ఇద్దరు వీరులు వచ్చారు. వారి శబ్దం ఆ ప్రశాంత వాతావరణాన్ని భంగపరిచింది. మాధవునికి సమీపంలో కూర్చొని ఉన్న ఒకరిని చూచి "గోస్వామీ, అన్యాయం జరిగిందయ్యా!" అన్నాడు.

మాధవుని ఏకాగ్రదృష్టి భగ్నమైంది.

"ఏమైంది పులవయ్యా?" గోస్వామి ప్రశ్నించాడు.

పులవయ్య ఒగరుస్తూ కూలబడ్డాడు. పక్కనున్న రెండవ వ్యక్తిమాత్రం వాచాలతతో, ఆవేశంతో చెపుతున్నాడు: "ఇంకేముంది, గోస్వామీ! మన విష్ణుకుండిన రాజవంశం మైలబడిపోయింది. మహారాజు మూడవ మాధవవర్మ చేసిన 11 అశ్వమేధాల ఫలమూ గంగలో కలిసిపోయింది."

మాధవుడు అదిరిపడ్డాడు. 'ఏమిటిది? ఏమైంది వీడికి?'

గోస్వామి వాణ్ణి మందలించాడు. "ఏమిటిరా నువ్వు మాట్లాడేది, వెధవా! రాజదూషణ చేస్తావేమిటి? స్పష్టంగా చెప్పు."

పులవయ్య కూడా తన పక్కవాడిని మందలించాడు. "ఈ పిచ్చి జగ్గడి మాటలకేం గోస్వామీ, పట్టించుకోకు."

"అసలేమైందిరా?" గోస్వామి ప్రశ్నించాడు.

పులవయ్య చెప్పాడు: "ఒక ప్రమాదం జరిగిపోయిందయ్యా."

"ఏమిటది?"

"గోస్వామీ" మాధవుడూ శ్రద్ధగా వింటున్నారు.

తప్పొప్పులకు తరతమ భేదాలతో నిమిత్తం లేదు. తప్పు ఎవరు చేసినా శిక్ష పడవలసిందే. కాని తప్పుచేసినవారు రక్తంలో రక్తమైనప్పుడు ఎలా శిక్షించడం? ఆ శిక్ష ఎవరిమీదపడుతుంది? దండించేవారే అధికంగా ఆ శిక్షకు మూల్యం చెల్లించవలసిన స్థితిలో కర్తవ్యం ఏమిటో బోధపడదు. తప్పటడుగు పడవచ్చు, మరి.

---

పులవుడు చెబుతున్నాడు.

"మన యువరాజాగారున్నారే యువరాజాగారు, వారిందాకా రాజవీధిలోనుండి రథంమీద వెళుతున్నారు. దానికి కొత్తగా మొన్న పారసీకంనుండి తెప్పించిన గుర్రాలు కట్టారు...."

జగ్గడు అందుకున్నాడు. "గుర్రాలంటే గుర్రాలా? భలే గుర్రాలు. ఘోరమైన గుర్రాలు. సూర్యుడి గుర్రాలలాంటి గుర్రాలు."

"నువ్వూరుకోరా, జగ్గా."

జగ్గడు అంటున్నాడు: "సూర్యుడి గుర్రాలన్నా అగుతాయేమోకాని ఈ పారసీకపు గుర్రాలున్నాయే, యువరాజుగారి గుర్రాలు..."

ఈసారి గోస్వామి తీవ్రంగా మందలించాడు. దానితో జగ్గడి నోరు మూతపడింది.

"నిజమే, గోస్వామీ. ఆ గుర్రాలు సామాన్యమైనవి కావు. వాటిని ఎంతో కష్టంమీద యువరాజుగారు స్వాధీనం చేసుకోగలుగుతున్నారు...."

"ఇంకో ఇంకోచోటైతే సరే. అలాంటి గుర్రాలతో రాజవీధిలోని జనులు రావచ్చునా?" జగ్గడన్నాడు.

పులవుడు జగ్గడిని మందలించి తాను చెప్పసాగాడు. "అప్పుడేమైందంటే, వేగంగా గుర్రాలతో రథం పోతున్నది. మధ్యాహ్నం మన కనకశర్మగారింట్లో శ్రాద్ధం జరిగింది కదా. దానికి విష్ణుశర్మ భోజనానికి వెళ్ళాడు. వెంబడి కొడుకునుకూడా తీసుకొని వెళ్ళాడు. భోజనం చేసి విశ్రాంతి తీసుకొని సాయంత్రం తిరిగి విష్ణుశర్మా, ఆయన చిన్నకొడుకూ ఇంటికి వెళుతున్నారు. ఎందుకనో ఖర్మకాలి రాజవీధినుండి వెళుతున్నారయ్యా వారు.

"ఇంతలో యువరాజుగారి రథం వచ్చింది. రథపు గుర్రాలు భయంకరంగా హేష పెడుతున్నాయి. ఆ హేషకు విష్ణుశర్మ బెదిరి పక్కకు తొలిగాడు. కాని చిన్నోడు మాత్రం దోవకు అడ్డంగా పరిగెత్తాడు. యువరాజుగారు రాబోయే ప్రమాదాన్ని ఊహించి కళ్ళాలను లాగారు. అయినా జరగవలసినదంతా జరిగిపోయిన తరవాత కాని అవి ఆగలేదు....రథచక్రాలు ఆ అర్భకుడిమీదనించి పోయాయయ్యా!"

"అయ్యో! అయ్యో!" గోస్వామి అప్రయత్నంగా అన్నాడు. మాధవుని కళ్ళు అసాధారణంగా ఎర్రపడ్డాయి.

"ఎంతపని జరిగిందయ్యా, పులవయ్యా!" ధారావాహికంగా నిట్టూరుస్తున్నాడు గోస్వామి.

"ఎంత రాజైతే మాత్రం దబ్బిచ్చి నేరాన్ని కప్పి

---

# ముదిగొండ శివప్రసాద్

---

పెట్టేస్తాడా?" జగ్గడు అరిచాడు.

"ఎవరిచ్చారు డబ్బు?" గోస్వామి ప్రశ్నించాడు.

"ఇంకెవరు, అస్తికోన వారకోసలు,"

"అదేమిటి?"

"ఔను, గోస్వామీ!" పులవయ్య చెప్పసాగాడు. మహారాజా హృదయం వేగంగా కొట్టుకుంటున్నది.

"ఆ బ్రాహ్మణ బాలుడి శరీరం రథచక్రంకింద పడి చితికిపోయింది. వెంటనే యువరాజుగారు రథం మీదినుండి కిందికి దూకారు. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనకు యువరాజా తల్లడిల్లిపోయారు. ఏమి చేయాలో తోచలేదు. ఒక పక్కన విష్ణుశర్మ చతికిలబడిపోయి రోదిస్తున్నాడు. జనం దూరదూరంగా నిలబడి ఆ దృశ్యం చూస్తున్నారు. ఇంతలోకే పాల మూరు దానశాసనం వేయించి ఉదయమే వచ్చిన అస్తికోన వారకోసలు రాజవీధినుండి వెళుతూ అక్కడికి వచ్చారు.

"వచ్చి ఈ సన్నివేశంవల్ల జరిగిన ప్రమాదం అర్థం చేసుకున్నారు. రెండు నిమేషాలలో చుట్టూ ఉన్న జనాన్ని చెదరగొట్టారు. ఆ బ్రాహ్మడిని బుజ్జగిస్తూ శవంతో సహా బయలుదేరారు. యువరాజుకూడా వస్తానన్నాడు కాని ఆ నాయకులు 'మీరు రాకూడదు. తొక్కంగా మేమే పని చక్కదిద్దుతాము. వెళ్ళండి' అని పంపేశారు... బహుశా ఇప్పుడా బ్రాహ్మణుణ్ణి నయానో భయానో ఆ నాయకులు నోరెత్తకుండా చేసిఉంటారు."

మాధవుడు గట్టిగా కళ్ళు మూసుకున్నాడు. తన తండ్రి ధర్మమూర్తి గోవిందవర్మ రూపుకట్టాడు. తాతగారు ఇంద్ర భట్టారకుడు పొడవైన తెల్లని గడ్డాన్ని నిమురుకుంటూ మహర్షి వలె కన్పడ్డాడు. 'భగవాన్, రఘు వంశాన్ని పోలిన తన ధర్మవంశానికి ఏమిటీ పరీక్ష?'

జగ్గడు ఏదో మాట్లాడుతున్నాడు. తీవ్రంగా యువరాజును విమర్శిస్తున్నాడు.

గోస్వామి అన్నాడు: "బుద్ధి లేదురా, వెధవా దేవునివంటి రాజకుమారుణ్ణి అంటావూ?"

"దేవుడు మనుషులను తింటాడా, అన్నా, మహారాజుగారు అపరిత వివిధ దివ్యవస్తులిపేర అనేక కఠిన శిక్షలు ప్రజలకైతే వేస్తారుకాని, తన కొడుకు విషయానికి వచ్చేటప్పటికి ధర్మం మారుతుందా, ఏమిటి?"

అంతా స్తంభించిపోయారు ఇంక ఈ జగ్గడికి పిచ్చి ఏమిటి? పులవుడు ఆశ్చర్యపడ్డాడు వీడికి పిచ్చి గిచ్చి ఏమీ లేదని.

"నోరు మూయరా. కళ్ళు పోతాయి. మహారాజాగారు ధర్మప్రభువులురా! ఆయనకీ విషయం తెలియదు. తెలిసినా ప్రజలు యువరాజుగారిపైన ఏ చర్య తీసుకునేందుకు అంగీకరించరు. పొరపాటు మానవసహజం. తెలియక జరిగింది తప్పెలా అవుతుంది?"

గోస్వామి చెప్పిన మాటలు పులవునికీ, జగ్గడికీకూడా రుచించినట్లే కనపడుతున్నాయి. కాని జగ్గని అసంతృప్తి తీరినట్లు లేదు. మాధవుడు మాత్రం అక్కడ మరొక క్షణం నిలవలేదు. నేరుగా అంతఃపురానికి వెళ్ళాడు.

* * *

అంతరంగిక మందిరం. రత్నదీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. వేగులవాడు వివిధ రహస్యాలూ రాజాగారికి నివేదించాడు. మాధవుడు ఓపికతో వింటున్నాడు. మాధవుడొక వార్తను వినాలని కోరుతున్నాడు. కాని



చేసుకొని పోయినంది ఆ వార్త రాలేదు.

విశేషాలన్నీ విని మాధవవర్మ "ఇంకేమిటి?" అని ప్రశ్నించాడు.

"ఇంక చేటికి చెప్పవలసిన దేమీ లేదు, ప్రభూ! దేశంలోని నలుమూలలనుంచీ నేటి సంధ్యాసమయం వరకు వివిధ ప్రాంతాల వేగులు పంపిన వార్తలు వన్నిటినీ సమీక్షించి తమకు సమర్పించాను. . ."

వేగును ఎవరో ఒక్కడి కోసారని మాధవవర్మ గ్రహించాడు.

మాధవవర్మ మాట్లాడలేదు. వేగు మాట్లాడలేదు. మాధవవర్మ వేగును పిలవిన్వలేదు. వేగు అక్కడినుంచి కదలలేదు.

ఉన్నట్టుండి మాధవవర్మ "మరి రాజధానిలో జరిగిన దత్ప్రమాదం వార్త చెప్పలేదేమి?" అని అన్నాడు.

వేగు వణికిపోయాడు. "ఏ దత్ప్రమాదం, ప్రభూ?" వేగు తడబడుతూ ప్రశ్నించాడు.

"అదే మాధవవర్మ కొడుకు చేసిన బ్రాహ్మణ హత్య..."

వేగు గద్గద కంఠంతో పెద్దగా అరిచాడు. "నేను బుద్ధిహీనుణ్ణి కాను, ప్రభూ. తమరు శ్రీరాముడే కాని నేనుమాత్రం ఆయన వేగును కాను. . ."

"శాలంకాయనా!" మాధవవర్మ పిలిచాడు. ఆ పిలుపులో ఏదో ధ్వని ఉంది. అది శాలంకాయనునికి అర్థమైంది.

"కామ్య, ప్రభూ నా ఉద్యోగధర్మం నిర్వహించాలనేనా తమదనేది? అవసరమైతే నన్ను ఉద్యోగంనుంచి తొలగించండి. . . అంతేకాని రాజకుటుంబానికి నేను ద్రోహం చెయ్యలేను." వేగు ఏడుస్తున్నాడు.

"నీ విక వెళ్లవచ్చు."

వేగు వెళ్లిపోయాడు.

ఆ రాత్రే మాధవవర్మ రాజ్యాంగపరిషత్తులోని సభ్యులు తమకన్నా తానే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ఏద్దైనా అన్యాయం జరిగేటట్లయితే అందుకు తమ నిర్ణయం ఏమిటో ముందే తేల్చుకొని వెళ్లిపోయారు.

రాత్రి ఏకటిలో ప్రకృతి ప్రశాంతంగా ఉన్నట్టు అనిపిస్తున్నదే కాని విజయవాటిక మొత్తమూ లోలోపల ఉడికిపోతున్నది.

తెల్లవారింది. సూర్యుడు క్రమంగా పైకి వస్తూ వికసించాడు.

రాజు నిండుపేరోలగంలో ఉన్నాడు. అందరి మనస్సులలోనూ ఏదో ఒక భయం పీడిస్తుంది.

ఆ రోజు ధర్మఘంటిక మోగుతుందా? ఏమో? ఎవరైనా సరే న్యాయం కోరినట్లయితే సభామధ్యంలోని ఆ గంటను బయటనుండి లాగితే, రాజుగారు లోనికి పిలిచి విచారిస్తారు.

మంత్రిగారు సభా కార్యక్రమాలు నడుపుతున్నారు. కాని మహారాజు మంత్రి ఏదో మానసిక అవ్యవస్థకు స్థిరంగా లోనై దానిని కృత్రిమంగా కప్పిపెట్టుకుంటున్నాడని తెలుసుకున్నాడు. అంతేకాదు అందరికీ ఈ సంగతి తెలిసిందన్నమాట. కానిప్పుడు ఈ విషయాన్ని ఏదో ఒకవిధంగా సభలో ప్రసక్తించేసి దానిపై తన న్యాయనిర్ణయం ఇవ్వాలని సమాయత్తపడుతున్నాడు మాధవుడు. ఇంతలోనే సభామధ్యంలో ఘంటిక మోగింది. ఎంత దారుణం! ఈ బ్రాహ్మణుడు న్యాయంకోసం ఘంటిక మోగించాడా? సేనాధిపతి కళ్లు ఎర్రబడ్డాయి. ఉదయం అతని కార్యాలయాలు ఇచ్చాడు, ఆ బ్రాహ్మణునికి దోషపరిహారంగా. అయినా మళ్లీ. . .!

సభలో ఆవేగం హెచ్చింది.

మహారాజు "ఆ ధర్మార్థిని లోనికి ప్రవేశపెట్టు" అని ఆజ్ఞాపించాడు. అందరి కళ్లు అటు తిరిగాయి.

ధర్మార్థి అయిన వ్యక్తి లోనికి ప్రవేశించాడు. మహామంత్రి అదిరిపడ్డాడు. మహారాజు కళ్లు ఆశ్చర్యంతో మెరిశాయి. సభ మొత్తం విస్మయపోయింది.


ఆ వచ్చిన వ్యక్తి విష్ణుశర్మ కాదు. మాధవవర్మ కుమారుడు — యువరాజు!

మహారాజు తల ఊపి "ఎందుకు వచ్చావు నీవు? ఏ న్యాయం కోరించింది నీకు?" అని ప్రశ్నించాడు.

యువరాజు సభవైపు చూశాడు. రాష్ట్రీక, దేశాధిక, గోవల్లభ, అశ్వవల్లభ, గ్రామభోజకాది సర్వాధికారులూ ఉపస్థితులై ఉన్నారు. మహారాజు పక్కనే మహామంత్రి, ఆ పక్కనే సేనానాయకులు, అవతల 'జనాశ్రయ ఛందోవిచ్ఛిత్తి' మొదలైన గ్రంథములు వ్రాసిన గణస్వామి ప్రభృతి పండితులూ, ధర్మసూక్ష్మాలూ తెలిసిన ఉన్నారు. అప్పుడు యువరాజు ఇలా అన్నాడు:

"తండ్రీ! యువతి ఏయూ అరుదాంకితా జనాశ్రయా! శక్తి నాయకుడా! నీ విష్ణుధ న్యాయార్థినై వచ్చాను.

"నిన్న సాయంత్రం నాకు తెలియకుండానే నేనొక గొప్ప నేరం చేశాను. ఒక బ్రాహ్మణబాలుని హత్యకు



గణేశుడు

(శిల్పం)

ప్రతికృతి - ఓలేటి నరసింహాలుగుప్త (మదనపల్లి)

పాల్పడ్డాను. నేను అశ్వసేనాధిపతిగా, పదకొండు అశ్వమేధాలూ చేసిన తమకు ఇదెంత నేరమో తెలియనిది కాదు. రాత్రి తెల్లవారుల్లూ నాకు విశ్రాంతి లేకపోయింది. నేటి ఉదయం నేను స్వయంగా ఆ విష్ణుశర్మ ఇంటికి వెళ్లి రాజసభకు వచ్చి మహారాజసన్నిధిని అభియోగం చేయవలసిందిగా కోరాను. కాని విచిత్రం! ఆయన అందుకు అంగీకరించడం లేదు. విష్ణుశర్మ భార్య ఒక మూల కూర్చొని కుమిలిపోతూ ఉంది. ఆమె కడుపులో పేగులు ఎలా కనలిపోతున్నాయో నాకు తెలుసు. అయినా వారు నేరారోపణ చేసేటందుకు సాహసించడం లేదు.

"కాబట్టి మహారాజా, నేనే స్వయంగా వచ్చి నా నేరాన్ని సభకు విన్నవించుకుంటున్నాను. తమరు సాక్షాత్తు ధర్మస్వరూపులు. కళింగులపై జరిగిన యుద్ధంలో దుర్గాదేవే స్వయంగా మీకు సహాయం చేసింది. అవసీత వివిధ విద్యలను అనుభవించడంలో తమరు ప్రవీణులు. కాన నా నేరానికి ధర్మోచితమైన శిక్ష విధించండి. . ."

సభలో హాహాకారాలు బయలుదేరాయి. విద్వాంసులు "సాధు! సాధు!" అంటున్నారు. "ఏమి ధర్మవంశమిది! ఆదర్శవంశము! రఘువంశమువంటి వంశము!" ఎడతెగని అభినందనలు.

మహారాజు కన్నులనుండి రెండు వెచ్చని బిందువులు రాలాయి. ఆనందబాష్పాలేనా? కావచ్చు, కాకపోవచ్చు!

రాజుగారి ఆజ్ఞ ప్రకారం కొంది సేపటిలోనే ధర్మనిర్ణయసభ తన తీర్పు తయారుచేసింది. సభ ఊపిరి బిగబట్టి కూర్చున్నది.

ఆచార్య గణస్వామి లేచి నిలబడ్డాడు. అందరూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వింటున్నారు. గణస్వామి ఇలా విన్నవించాడు:

"మహారాజా, మేము శిక్షాస్మృతులన్నీ జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఈ నిర్ణయానికి వచ్చాము. యువరాజును వదిలివేయవచ్చు!"

సభ గట్టిగా నిట్టూర్చింది. అమాత్యవర్యులూ, సేనానాయకులూ సంతృప్తి పడ్డారు. కాని మహారాజు గారుమాత్రం శాంతించినట్టు కనపడటం లేదు.

మాధవవర్మ మాటిగా గణస్వామివైపు చూస్తూ "ఆచార్యవర్యా! మీ సామూహిక చర్చల ఫలితంగా వచ్చిన ధర్మనిర్ణయం విన్నాము. కాని నన్నది సంతృప్తి పెట్టలేదు. ఏ శాస్త్రం ఆధారంగా తామీ నిర్ణయాన్ని తీసుకున్నారో వివరిస్తారా?"

"చిత్తం.తమకు తెలియని ధర్మశాస్త్రాలేమున్నాయి తనకి? నేరం చేసిన వ్యక్తి యువరాజు. రాజ్యానికి కాబోయే పాలకుడు. ఒక కుటుంబశ్రేయస్సు కొరకు ఒక వ్యక్తిని, ఒక గ్రామశ్రేయస్సుకొరకు ఒక కుటుంబం, ఒక మండలశ్రేయస్సు కొరకు ఒక గ్రామం, ఒక దేశశ్రేయస్సుకొరకు ఒక మండలం నాశనమైనా నష్టంలేదని శాస్త్రం చెబుతున్నది. యువరాజుగారు ఈ మహాంధ్రదేశానికి కాబోయే సంరక్షకులు. బ్రాహ్మణవధ అనుద్దేశపూర్వకంగా జరిగినా అది నేరమే కావచ్చు. కాని అది సామాన్యుల విషయంలో. ఇక్కడ ధర్మశాస్త్రం. . ."

మాధవుడు కళ్ళు మూసుకున్నాడు. ఎవరో ఫక్కున తన్ను వెక్కిరిస్తున్నట్లు నవ్వు వినపడింది — ఎవరు? ఎవడు? మనస్సుతో బాగా చూచాడు. జగ్గడు. జగ్గడు తన్ను పరిహసిస్తున్నాడు. "స్వంత కొడుకయ్యేసరికల్లా ధర్మం మారిందేం, రాజా!" అంటున్నాడు జగ్గడు. జగ్గడు రాజ్యంలోని ఒక సామాన్యుని మనస్తత్త్వానికి స్పష్టమైన ప్రతిబింబం. జగ్గడు ఇంకా నవ్వుతున్నాడు. మహారాజు ఆ దృశ్యం భరించలేక కళ్ళు తెరిచాడు.

మహారాజు లేచి నిలబడ్డాడు. సభ మొత్తం లేచి నిలబడ్డది. తన వేదికనుండి రెండడుగులు ముందుకు వచ్చాడు. మంత్రిమండలీ, రాజ్యాంగసభ్యులూ చేతులు కట్టుకున్నారు.

మాధవవర్మ అన్నాడు: "మహాశయులారా! ఒక బ్రాహ్మణుని ఒక క్షత్రియుడు హత్య చేశాడనుకోండి. దానికి శిక్షాస్మృతి ఏమి చెపుతున్నది?" మహారాజు సూటిగా చూస్తున్నాడు.

తడబడుతూ అన్నాడు గణస్వామి: "మరణశిక్ష."

"నే నదే యువరాజుకు విధిస్తున్నాను!"

రాజు నోటివెంట వచ్చిన ఈ వాక్యం పిడుగుపడ్డట్లు వచ్చింది.

సభలో అగ్నిపర్వతం బద్దలు కాబోతున్నది. అది జరుగుతుందని మాధవవర్మకు ముందే తెలుసు. అందుకని వెంటనే "యువరాజును యువరాజుగా కాక ఒక మామూలు క్షత్రియునిగా భావించి నే నీ శిక్ష విధిస్తున్నాను. ధర్మానికి రాజ్యమూ, రాజూ అందరూ ఒకటే! ఈ నిర్ణయం మీకు నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు. కాని ఇది ధర్మపీఠంనుండి మహారాజుగా నేను ఇస్తున్న శాసనం. దీనికి వ్యతిరేకం కాకూడదు. అక్షరాలా అమలు జరిగితీరవలసిందే" అంటూ చకచక నడిచి వెళ్లిపోయాడు.

అంతే! సభలో అగ్నిపర్వతాలు ఎన్ని బద్దలైనా అన్నీ ధ్వనులూ అంతరంగాలలోనే అణగారిపోయాయి.

తిరిగి, ఆ సాయంత్రం...ఊరివెలుపల వధ్యశిల సమీపంలో రాబందులు గిరగిర తిరిగాయి. రాత్రి కొంచెం పొద్దుపోయిన తరవాత ఊరివెలుపల నక్కలు పెడుతున్న ఊళలు, నిరాహారులై నీళ్ళుకూడా ముట్టకుండా బాధతో పడుకున్న నగరవాసులందరికీ వినిపించాయి. అంతఃపురంలో మహారాణి కడుపులో పేగులు కనలి కనలి ఏడ్చాయి.

ఆ రాత్రి మహారాజు విశ్రాంతి లేకుండా అటూఇటూ మందిరోపరిభాగంపై తిరిగాడు. తిరిగి తిరిగి ధర్మదేవత చిత్రపటంముందు కొంతసేపు నిలబడ్డాడు. బోనులోని ఆకలిగొన్న పులి శాంతించి పడుకున్నట్లు ధర్మదేవత పటంనుండి శాంతిని పొందిన మాధవవర్మ హంసతూలికాతల్పంపైకి దేహాన్ని చేరవేశాడు. కన్నులు మూతపడ్డాయి. మగత నిద్ర. . . నిద్రలో ఏదో కల . . .

మాధవుడు ఉలిక్కిపడి లేచాడు. ఆకాశంనుండి హేమవర్షం కురుస్తున్నది. దేవతలు దుందుభులు మోగిస్తున్నారు. మాధవునిపై ఎవరో గీర్వాణ భాషలో స్తోత్రపాఠం చదువుతున్నారు.

మాధవుడు లేచి నిలబడ్డాడు. విజయవాటిక మొత్తం బంగారపు చినుకులతో తడిసిపోతున్నది. ఏమిటిది? కలా? నిజమా? ఏమో! మాధవునికి తెలియడం లేదు.

★

# ఉత్తరాలు

(2 వ పేజీ తరువాయి)

## చిక్కుడం

21—12—66 వ తేది సంచికలో ముఖ్యంగా వినయభూషణ్‌గారి 'కన్నయ్య'నన్నెంతో ఆకర్షించింది. 'నల్లనయ్య'ను తను చేరలేకపోతుందనే భయం, అతగాడి చిలిపిచేష్టలు ఊహించుకుంటూ పొంగిపోతున్న 'రాధ' హృదయవేదనను చక్కగా రచించారు. అదే పేజీలో నల్లనయ్యను చిత్రించారు. కాని చిత్రకారులు చిత్రించిన 'నల్లనయ్య' వెన్న, పాలు తినకుండా చాలా చిక్కిపోయినట్టుగా ఉన్నాడు.

ఇదే సంచికలో మధుశ్రీగారి 'పసినాటి బాష్యతలు', ఎస్. ఆర్. రెడ్డిగారి 'తల్లి ఒడిలో' గేయాలు చాలా బాగున్నాయి.

—కుమారి ఎస్. సుగుణ
(సీతారాంపురం మైన్స్)

* * *

14—12—66 వ తేది సంచికలో 'ప్రమదావనం' శీర్షికలో 'పండుగలు, వ్యర్థమైన ఆడంబరాలు' అన్న వ్యాసం ఎంతో బాగుంది. నేటి కాలపరిస్థితులనుబట్టి, ఎవరి ఆర్థిక పరిస్థితులనుబట్టి వారు మోక్షంలో మోక్షము పొందునట్టు బహిరంగంబరములను సరిదిద్దుకొనవలెనని చక్కగా బోధించిన వి. కె. మణిగారికి నా ధన్యవాదాలు.

—టి. ఎస్. స్వామి
(ముక్కామలరావుపేట)

* * *

14—12—66 వ తేది సంచికలో 'విత్ ది బెస్ట్ కాంప్లిమెంట్స్!' కథ చాలా బాగున్నది. కథకు బాపుగారు వేసిన బొమ్మలు కార్టూను సినిమా చూచినట్లున్నది. రచయిత్రికి, బాపుగారికి నా ధన్యవాదములు.

'రేడియోలో విన్నవి' శీర్షికలో కార్యక్రమాల కార్యక్రమంపై విమర్శ చేసిన శ్రీ ఆర్. వి. రావుగారికి, శ్రీ అరవపల్లి వెంకటసుబ్బారావుగారికి నా అభినందనలు.

'సమాంతర రేఖలు', 'చదరంగం' సీరియల్స్ చాల బాగున్నవి.

—టి. కనుకాకరరావునాయుడు
(నెల్లూరు)

## సీరియల్స్

14—12—66 వ తేది సంచికలో 'సమాంతర రేఖం' చాల బాగుంది. సునీతపాత్ర కథకు మణిపూస. కథ మంచి రసవత్తరంగా ఉంది. 'చదరంగం' కూడ నన్నెంతో ఆకర్షించింది.

—రాజ్యలక్ష్మీవర్మ
(కాకినాడ)

* * *

'చదరంగం', 'సమాంతరరేఖలు' సీరియల్స్ రెండూ చాలా బాగున్నాయి.

ఈ వారం గొల్లపూడి సీతాదేవిగారి కథ 'తెలితెరలు' నాకు చాలా నచ్చింది. ప్రకృతిని చాలా చక్కగా వర్ణించారు రచయిత్రి. నీరజ పాత్ర చాలా బాగుంది. కాని చిన్న సందేహం. కథ చివర "సంతకంచేసి అందుకున్నాడు" అని ఉంది. దేనిని? ఎవరు? ఎప్పుడు? అనే సందేహం ఆ పేరా పూర్తిగా చదివితేగాని తెలియలేదు. కాని, మామూలుగా ఉత్తరాలను సంతకంచేసి తీసుకోవడం అనుకుంటాను. అది ఎక్స్‌ప్రెస్ డెలివరీ అని రచయిత్రిగా రసేట్టయితే ముందే తెలిపినట్టయితే బాగుండేది. అది తప్పితే కథ అంతా చాలా సహజంగా ఉంది. రచయిత్రిగారికి నా అభినందనలు తెలుపండి.

— పి. ఎల్. ప్రసన్న
(విజయవాడ—3)

* * *

21—12—66 వ తేది సంచికలో నిలోఫర్ సుల్తానాగారు వ్రాసిన 'రంజాన్ పండుగ' వ్యాసం బాగుంది. హిందువులమైన మాకు ముస్లిం పండుగను గురించి తెలుసుకునే అవకాశం కల్పించిన రచయిత్రి నిలోఫర్ సుల్తానాగారికి, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు.

— జి. వెంకటసుబ్బమ్మ
(కర్నూలు)

## దీపావళి కథల పోటీ

దీపావళి పోటీలో బహుమతి పొందిన కథలు ఇంతకుముందు బహుమతి పొందిన కథలకంటె సాహిత్యంలోనూ, కథాసంవిధానంలోనూ ఎంతో అత్యున్నతంగా ఉన్నాయి. కాని ఈమధ్య సినిమాలలోవలె అన్నీ డాక్టర్ల మీద వస్తున్నాయే — అలాగే ఈతూరి కథలుకూడా ఆస్పత్రి వాతావరణము, డాక్టర్లు, రోగులతోనే నిండి ఉన్నాయి. ప్రచురించిన అయిదు కథలలో మూడు కథలు (మెజారిటీ) అలా ఉన్నాయి. ఏమిటో రచయిత(త్రు)లు డాక్టర్లమీద పడ్డారు! శ్రీమతి ద్వివేదుల విశాలాక్షిగారు వ్రాసిన కథ బహుమతికి అర్హంగా లేదు. దీపావళి ప్రత్యేకసంచిక గెటప్ బాగుంది. కాని ఖరీదు (75 పై.) ఎక్కువ అనిపిస్తోంది.

— బొడ్డు శ్రీహరిరావు
(మునాబెడా—ఒరిస్సా)

* * * *

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 'దీపావళి ప్రత్యేక సంచిక' అన్ని హంగులతో సర్వాంగసుందరంగా దర్శనమిచ్చింది.

మొదటి బహుమతి పొందిన 'సృష్టి కిరణం' ఇతివృత్తం పాతదే అయినా చెప్పిన తీరులో కొత్తదనం కనిపించింది.

పోటీ కథలలోకెల్లా ద్వితీయ బహుమతి పొందిన 'వెనుకకు తిరిగిన కాలచక్రం' పాత కథలోనిది సరికొత్త ప్రయోగం. ఈ ప్రత్యేక [illegible] రక్షణకు పట్టుగొమ్మయిన ఈ కథ [illegible] చిరకాలం నిలిచిపోతుంది!

'నాన్న నడిపే జీవితం' [illegible] ఎందుకో జాగుప్సాకరంగా తోచింది.

'ఎదురుచూచిన [illegible] కనిపించింది. [illegible]